REGD. NO. A. 18

విడి ప్రతి 0-20 న. పై

శుక్రవారం 22-12-61

# జమీన్‌రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 33 ★ సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ★ సంచిక 51



ఢిల్లీలో ఆంధ్ర కాంగ్రెస్ అభ్యర్థుల నిర్ణయం యింకా పూర్తి కాలేదు.

ఢిల్లీ వార్త * * *

# పార్టీ నాయకత్వానికి శ్రీ నీలం సంజీవరెడ్డి

## హైకమాండు నిర్ణయం: ఎన్నికలనంతరం అధ్యక్షతకు స్వస్తి

## ముఖ్యమంత్రి సంజీవయ్యకు స్వంత బలంలేదని అభిప్రాయం

## నాయకుని నిర్ణయం ముందుజరగడం ఐక్యతకు దోహదకారి అవుతుందని అగ్రనాయకుల భావం

ఎన్నికలనంతరం ఆంధ్రప్రదేశ్ నూతన శాసనసభ కాంగ్రెస్‌పార్టీకి శ్రీ నీలం సంజీవరెడ్డి నాయకత్వం వహించాలని కాంగ్రెస్ హైకమాండు నిర్ణయించింది. ఈ నిర్ణయాన్ని ప్రకటనద్వారా వెల్లడించుటకుగూడా వుద్దేశించారటగాని, ఎందువల్లనో తిరుగా విరమించుకున్నారు. ప్రధాని శ్రీ నెహ్రూగూడా ఈ ఏర్పాటుకు అంగీకరించారని తెలుస్తున్నది.

శ్రీ సంజీవరెడ్డి నాయకత్వ వార్త 'జమీన్‌రైతు' పాఠకులకు క్రొత్తగాదు. ఆంధ్రలో తొలిసారిగా దీనిని వెల్లడించగలిగింది 'జమీన్‌రైతు'

శ్రీ సంజీవయ్యకు స్వతహాగా బలంలేదని, వారు పార్టీలో మరొకరిమీద ఆధారపడవలసివుంటుందని, పార్టీని ఏకత్రాటిమీద నడిపించే శక్తి శ్రీ సంజీవయ్యకు లేదని అగ్రనాయకులు అభిప్రాయపడినారు. అందువల్లనే శ్రీ సంజీవరెడ్డిని తిరుగా ఆంధ్రకు పంపుటకు నిర్ణయించుకున్నట్లు తెలుస్తున్నది. శ్రీ సంజీవరెడ్డి ఎన్నికలనంతరం కాంగ్రెస్ అధ్యక్షతకు రాజీనామాయిచ్చి, ముఖ్యమంత్రిత్వాన్ని స్వీకరించగలరనిగూడా తెలుస్తున్నది.

పెక్కు రాష్ట్రాల విషయంలోగూడా కాదగిన నాయకుని దృష్టిలో వుంచుకునే హైకమాండు అభ్యర్థులను నిర్ణయించింది. ఆంధ్రలోగూడా ముందే నాయకుని నిర్ణయించుకున్నందువల్ల ఎన్నికలలో కాంగ్రెస్ వాదులు ఒకరికొకరు వ్యతిరేకంగా పనిజేసుకునే ప్రమాదం తప్పిపోతుందని, యిది ఐక్యతకు దోహదమిస్తుందనేది హైకమాండు వుద్దేశ్యంగా కనబడుతుంది. దేశంలోని సమస్యా రాష్ట్రాలసంఖ్యను తగ్గించుటకే ఆంధ్ర విషయంలోగూడా అగ్ర నాయకులు ఈ నిర్ణయానికి వచ్చినట్లుంది. నాయకత్వ నిర్ణయంవల్లనే అభ్యర్థుల నిర్ణయంగూడా అలస్యమైంది.

## సంజీవయ్య పార్లమెంటుకు

ఆంధ్ర కాంగ్రెస్ ఎలక్షన్ కమిటీచే కర్నూలుజిల్లా కోడుమూరు నియోజకవర్గ శాసనసభ అభ్యర్థిగా నిర్ణయింపబడిన ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్యను, పార్లమెంటు అభ్యర్థిత్వాన్ని స్వీకరించవలసిందిగా కాంగ్రెస్ హైకమాండు కోరినట్లు తెలుస్తున్నది. ఈ కారణంగానే గతవారం జరగవలసిన ఏ.ఐ.సి.సి. అభ్యర్థులనిర్ణయం వచ్చేవారానికి వాయిదాపడింది. పార్లమెంటు అభ్యర్థిత్వాన్ని స్వీకరించే విషయంలో ఆలోచించుటకు శ్రీ సంజీవయ్య కొంత వ్యవధిని కోరారట.

ఎన్నికలనంతరం ముఖ్యమంత్రిత్వానికి శ్రీ నీలం సంజీవరెడ్డిగారిని నిర్ణయించడమే శ్రీ సంజీవయ్యను రాష్ట్రరంగంనుంచి కేంద్రరంగానికి మార్చుటకు కారణంగా కనబడుతుంది. అసలు శ్రీ సంజీవయ్య మొదట పార్లమెంటుకు పోవుటకే సంకల్పించారు. కాని తిరుగా తనకు శ్రీ అల్లూరు సత్యనారాయణ

—కొరవ 7-వ పేజీలో.

# రాపూరులో ఏ. సి.

## తక్కువ శ్రమతో ఎక్కువ మెజారిటీతో విజయంపొందే వాతావరణం

కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి 14 తేదినుండి, మధ్యలో రెండురోజులు మినహాయించి, రాపూరు నియోజకవర్గంలో నిర్విరామంగా ఎలక్షన్ ప్రచారం చేస్తున్నారు. పల్లెపల్లె గ్రామం తిరుగుతున్నారు. ఉపముఖ్యమంత్రి శ్రీ కొండా వెంకటరంగారెడ్డిగారు కూడా కలిసేరు, పొదలకూరు ఎలక్షన్ సభలలో ఉపన్యసించారు.



ఇచ్చట ప్రతిపక్షం అభ్యర్థి ఎవరైనది ఇంతవరకు బయటపడలేదు. ఉంటే స్వతంత్రపార్టీ అభ్యర్థి వుంటాడేగాని, మరేపార్టీకూడా శ్రీ సుబ్బారెడ్డితో పోటీకి తలపడేట్టులేదు. స్వతంత్రపార్టీలో ఎవరు? అనేప్రశ్నకు సమాధానం దొరకటలేదు. ఉమ్మడికలువూరు యువకుడు, సౌమ్యుడు శ్రీ పెమ్మసాని సర

—కొరవ 7-వ పేజీలో.


## బేటరీలైట్ ఉచితం

### నిర్మల గిఫ్ట్ కూపన్లు పొందండి

నిర్మల స్పెషల్ కాఫీపొడి ప్యాకెట్లు మూడు సైజులలో గిఫ్ట్ కూపన్లు వేయబడును, కనుక వాడుకదార్లు ఈ క్రిందివిధముగా కూపన్లు ఇచ్చిన వారికి ఒక యిండియన్ పైలట్ పేనాగాని లేక యిండియన్ యెవరెడి బ్యాటరీలైటు (2 సెల్సుతో వున్నది) గాని ఉచితముగా ఇవ్వబడును.

| | | | |
|---|---|---|---|
| 400 | గ్రాములు | కూపన్లు | 25 |
| 200 | ,, | ,, | 50 |
| 100 | ,, | ,, | 100 |

గ్రాము : నిర్మల    ఫోన్ : 280

నిర్మల కాఫీ వర్క్సు

ట్రంకురోడ్డు — నెల్లూరు

# గోపాలరెడ్డి అభ్యర్థిత్వంపట్ల అపూర్వోత్సాహం

# రామచంద్రారెడ్డి అసత్య ప్రచారంపై ఏ. సి. నిశిత విమర్శ

—*—

## ఉదయగిరిలో కాంగ్రెస్ విజృంభణ - స్వతంత్ర కమ్యూనిస్టు అపవిత్ర ఐక్యతకు విముఖత-కావలిలో రామచంద్రారెడ్డికి మనిషిదొరకని పరిస్థితి

కావలి పార్లమెంటు నియోజకవర్గంలో శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారి అభ్యర్థిత్వం పట్ల కోలాహలంగా ప్రజలలో కానవస్తున్న అపూర్వోత్సాహం శ్రీ ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నది. కొండపి మొదలు కోవూరు వరకు నెలకొన్న వాతావరణాన్ని గమనిస్తే, ఫలితం 1937 ఎన్నికలకు ఏమాత్రం తీసిపోదని, అంతకంటె ప్రోత్సాహకరంగా, ఆనందదాయకంగా వుండగలదనిపిస్తుంది. ప్రచారపు మాటలు కాదు; నిష్పాక్షిక పరిశీలకులెవరైనా యిందుకంటె భిన్నంగా అంచనా వేయలేరు.

కోవూరుతాలూకా, జిల్లాలో కమ్యూనిస్టులకు ఆయువుపట్టు. అట్లానే స్వతంత్రపార్టీ వారైన దొర్లవారికికూడా. ఇరువురు ఏకమైతే యిక అడ్డుండదనే ఆశతో ఎన్నికసన్నాహాలకు సిద్ధమైనారు. కాని యదార్థపరిస్థితులను గమనిస్తే, కమ్యూనిస్టులు యింత బలహీనంగా, ఇంత దీనస్థితిలో తమపార్టీ చరిత్రలో ఎన్నడూ లేరని చెప్పవలసివుంటుంది. తమపార్టీ ప్రచారానికి, బలానికి తమను వుపయోగించుకోవడం తప్ప, తమ శ్రేయానికి వారుచేసింది ఏమీ లేదని, వారివల్ల తామేవిధంగాను లాభపడలేదు సరికదా, తీవ్ర కష్టనష్టాలకు గురియైనామనే భావం హరిజనాది పేదవర్గాలలో కనబడుతున్నది. దానికితోడు బంజరుభూముల పంపకం శరవేగంతో సాగుతున్నది. సంజీవయ్య మంత్రివర్గం వీటిపంపకంపట్ల, పేదలసమస్యలపట్ల అత్యంత శ్రద్ధాసక్తులను ప్రదర్శిస్తున్నది. తమసమస్యల పరిష్కారానికి, తమ శ్రేయానికి కమ్యూనిస్టుల సహాయం అవసరంలేదనే అభిప్రాయం హరిజనులలో ప్రబలింది. ఏమిచేసినా కాంగ్రెస్ ప్రభుత్వం చేయవలసిందేననే విశ్వాసం వారిహృదయాలలో దృఢంగా నాటుకున్నది. అందువల్ల వారు కమ్యూనిస్టులవంకకు పోవడంలేదు. ఈవిషయము ఈపంచాయతీలలో [illegible] ప్రకటితమైన విధవలారు పేదల ప్రకటనస్పష్టం చేస్తుంది.



ఆదీగాక, బిష్వారెడ్డి శంకరయ్యగాని, యితర కమ్యూనిస్టు నాయకులుగాని గత ఎన్నికల సమయంలో తప్ప, మధ్యలో తమ వంక చూడలేదనే అభిప్రాయంకూడా హరిజనులలో ఏర్పడింది. వచ్చేరాదు ఎన్నికల ప్రచారానికి పోయిన కార్యకర్తలు కాలీహామీ యిచ్చే అడిగి తంపారు ఆ హరిజనులు.

ఇదీగాక, తాము పేదవారి ప్రతినిధులమంటూ, అభివృద్ధి నిరోధకమైన స్వతంత్ర పార్టీతో చేతులు కలపడం, కమ్యూనిస్టులపట్ల పేద మధ్యతరగతి ప్రజలలో, కడకు తమ పార్టీ వర్కర్లలో, సానుభూతిపరులలో సైతం తీవ్రవిముఖతను కలుగజేసింది. కమ్యూనిస్టుల శ్రద్ధాసక్తులు, ప్రేమ తమకొరకు గాదని, పార్టీ కొరకని, పార్టీకోసం ఏమి చేసికైనా సిద్ధమని పేదలు గ్రహించగలిగారు. కోవూరు తాలూకాలో తమకు పెన్నిధియైన హరిజనాది పేదవర్గాలలో ఈ విధమైన విముఖత వస్తుందని కమ్యూనిస్టులు వూహించి వుండరు. అందువల్లనే ఈ నియోజకవర్గంలో పార్టీనడుం విరిగినట్లే భావిస్తున్నారు.

అట్లానే, కమ్యూనిస్టులతో పొత్తు స్వతంత్ర పార్టీవారికికూడా వ్యతిరేక ఫలితాలకు దారితీసింది. అంతకుముందు ఎవరిలోనైనా వీరిపట్ల సానుభూతి అనేది వుండివుంటే అది ఈ కలయికతో తుడుచుకొని పోయింది.

—కొరవ 11-వ పేజీలో.

# ఎలక్షన్ సన్నాహాలు

* * * పరిశీలకుడు * * *

### కాంగ్రెసు కేంద్ర ఎన్నికలసంఘం కృషి

కాంగ్రెసు కేంద్ర ఎన్నికలసంఘం కృషి యీ వారం శిఖరస్థాయి నందుకున్నది. దాదాపు వారంపైగా బీహారు, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ కాంగ్రెసు అభ్యర్థుల సెలక్షనులో కేంద్ర ఎన్నికలసంఘం నిమగ్నమై పోయింది. పై మూడు రాష్ట్రాలలో కాంగ్రెసుపార్టీలో గ్రూపుతత్వం ప్రబలి వుండుట, అభ్యర్థుల నిర్ణయం కాంగ్రెసు కేంద్ర ఎన్నికలసంఘానికి చాల కష్టమైంది. ఆంధ్ర, పంజాబు, మైసూరు రాష్ట్రాలలో ముఠా తగవులున్నప్పటికీ, వాటికి సంబంధించిన అభ్యర్థులనిర్ణయంలో అంత చిక్కులేర్పడలేదు. ఏవో కొన్ని స్థానాలుమినహా బీహార్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలకు సంబంధించి కాంగ్రెస్ అభ్యర్థుల నిర్ణయం జరిగిపోయింది.

—కొరవ 12-వ పేజీలో.

# కాంగ్రెస్ కనీసం 50 ఏండ్లు అధికారంలో వుండగలదు

—★—

## ఉపముఖ్యమంత్రి కె. వి. రంగారెడ్డి ఉద్ఘాటన




కాంగ్రెస్ తక్కువలో తక్కువగా 50 ఏండ్లు అధికారంలో వుండగలదని, తాము అధికారంలోకి రాలేమని కాంగ్రెస్ ప్రతిపక్షాలుసైతం అంగీకరిస్తున్నారని, అధికారానికి రాలేనివారు ప్రజలకు ఏమీ చేయలేరని, కావున ప్రజలు కాంగ్రెస్ కే ఓట్లిచ్చి గెలిపించవలసిందిగా ఉపముఖ్యమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి 19 తేది కలిచేడు, పొదలకూరు తదితర సభలలో విజ్ఞప్తిచేశారు.

ఓటుయిచ్చేముందు తాము ఎందుకు యిస్తున్నది ఆలోచించి యివ్వవలసిందిగా చెప్తూ; కాంగ్రెస్ వ్యతిరేకులు స్వతంత్రంగా ఒక బిల్లు తెచ్చి శాసనసభలో ప్యాస్ చేయించుకునే స్థితిలో వుండరని, అటువంటప్పుడు ప్రజలకు

—కొరవ 11-వ పేజీలో.


క్రిస్టమస్ గ్రీటింగ్సు

మా కేకులు - మా బిస్కత్తులు - మా రొట్టెలు తిన్నవారు యీ సంవత్సరమంతా హాయిగా ఉండగలరని మా వాంఛ



పూర్ణా బిస్కట్ ఫ్యాక్టరీ

సుబేదారుపేట (Tel : 294) నెల్లూరు

# ఇతర జిల్లాలు

## * తిరుపతి విశ్వవిద్యాలయంక్రింది కళాశాలలసమ్మె
## * యూనివర్సిటీకి తార సావిత్రి 25 వేలు విరాళం
## * చుండూరుపల్లి హత్యకేసులో ముద్దయిఅరెస్టు
## * సూర్యనారాయణమ్మహత్య: ముద్దయిఅంగీకారం


ప్రతిరోజు రెండు పర్యాయములు పరీక్షలు జరిపే శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం చేసిన నిర్ణయానికి నిరసనగా గత 12 వ తేది నుండి రాయలసీమ, నెల్లూరుజిల్లా విద్యార్థు లందరూ సమ్మె కొనసాగిస్తున్నారు. తిరుపతి విశ్వవిద్యాలయానికి అనుబంధంగావున్న కాలేజీల విద్యార్థులందరూ సమ్మెలో పాల్గొన్నారు. ఈ సమ్మె పూర్తిగా జరిగింది. విద్యార్థులు తమ క్లాసులకు పోవడమే గాకుండ యీ నెల 11 తేదినుండి ప్రారంభమైన అరు నెలల పరీక్షలకుగూడ హాజరుకాలేదు.

ఈ ఆందోళనోద్యమాన్ని కడప కాలేజి విద్యార్థులు ప్రారంభించగా, తర్వాత మిగత జిల్లాల విద్యార్థులు సమ్మెచేశారు. కర్నూలు, అనంతపురం, నెల్లూరు, కావలి, చిత్తూరు, మదనపల్లె కాలేజీలలన్నింటిలో సమ్మె కొన సాగుచున్నది. కడప గవర్నమెంటు కాలేజి మాత్రం మూసివేయబడింది.

పై కాలేజీలకు సంబంధించిన విద్యార్థుల ప్రతినిధులు తిరుపతిలో యీ నెల 15 తేది సమావేశమై, విద్యార్థులపక్షంగా శ్రీయుతులు యస్. సుభాకరరెడ్డి, యమ్. భాస్కరరావు, కె. వి. రమణారెడ్డి, బి. సీతారామస్వామి రెడ్డిగారలు, విశ్వవిద్యాలయం అధ్యక్షులు శ్రీ గోవిందరాజులు నాయుడుగారిని యీ నెల 15 తేది కలసుకొని తమ న్యాయమైన కోర్కెలను వివరించారు. వైస్‌ఛాన్సలర్ విద్యార్థుల కోర్కెలను నిరాకరించారు. సంప్రతింపులు విఫలమైనాయి.

తర్వాత పై కాలేజీల విద్యార్థి సంఘాల ప్రతినిధులందరు తిరుపతిలో సమావేశమై తమ కోర్కెలను విశ్వవిద్యాలయాధికారులు అంగీకరించేంతవరకూ సమ్మె కొనసాగించేందుకు నిశ్చయించుకున్నారు. ఎలాంటి అవాంతరాలొచ్చినా వాటన్నింటినీ అధిగమించి, శాంతియుతంగా సమ్మె సాగించాలని అన్ని కాలేజీల విద్యార్థులకు విజ్ఞప్తిచేశారు.

—కొరవ 8-వ పేజీలో



## ★ బంజర్ల పంపకం: కమ్యూనిస్టుల మోసం: విడవలూరు భూములులేని పేదల ప్రకటన
## ★ దగదర్తి-రాచర్లపాడు ఇర్రిగేషన్‌స్కీము: హైదరాబాదుకు రాయబారం : శ్రీ గోపాలరెడ్డి కృషి
## ★ ఉదయగిరి బి. డి. ఓ. సేవా ప్రశంస : వీడ్కోలు

విడవలూరు గ్రామానికిచెంది, బంజరు భూముల పట్టాలు పొందిన, చింతల సామ్యూల్, విడవలూరు డేవిడ్ ప్రభృతులైన 27 మంది, కమ్యూనిస్టుల చర్యలనుగూర్చి తమ అనుభవాలను వివరిస్తూ యీక్రింది ప్రకటన పంపినారు. వారి ప్రకటనను యథాతథంగా ప్రకటిస్తున్నాము:

"ప్రభుత్వం అనాధీనం భూములు పట్టాల కిచ్చెదమని దండోరా మూలకముగా తెలిసిన తరువాత శ్రీ బస్సారెడ్డి శంకరయ్య, మా వూరు కమ్యూనిస్టులు, మావద్దకువచ్చి గవర్నమెంటుతో పోట్లాడి మేము యీ వుత్తరువు తెచ్చినాము, అర్జీలు తెచ్చిన ఖర్చులకేగాను యకరా 1.కి రు. 10-00 లు, ఫారము 1 కి రు 1-00 లు, యిపుడు పట్టాలకు తెచ్చియిచ్చు నంతవరకు ఖర్చులు రు 10-00 లు, కల్లు రు 21-00 లు యిస్తే పట్టాలు తెచ్చియిస్తాము; యీ జి. ఓ. 1 నెలమాత్రమే వుండును; యీ నెలదాటితే పట్టాలకు యివ్వరు; కారం కోణాలలోపల మీరు పైకమునుండి నాచేతికి యివ్వండి అని శ్రీ బసవారెడ్డి శంకరయ్య చెప్పినారు. తరువాత మేము పై విషయం గ్రామ కరణం, మా గ్రామ పంచాయితీ ప్రెసిడెంటు గారలతో చెప్పగా మేము దబ్బు ఖర్చుపెట్టు కొనవసరము లేదని, వుచితముగా తాము చేయించిపెడుతామని ఫారములుగూడా వుచితముగా యిచ్చినారు. పట్టాలుకూడా వెంటనే యిప్పించినారు. మరల శంకరయ్యగారు వచ్చి డబ్బుయివ్వమని అడిగినారు. కాని మేము యింతకుముందు పట్టాలు తెచ్చియిస్తాను అని రు 6-4-0 లు వసూలు చేసినావు, చౌకిడిపోలు పెట్టిస్తానని మనిషి 1 కి రు 1-1-0 లు వసూలుచేసినావు, నీ సహాయం చాలు; మాకు పట్టాలు వుచితముగాయిచ్చినారు అని చెప్పగా మేము వారికి లోబడినామని, వారి యేజంట్లమని, కొరవ రావలసినవారికి పట్టాలు యెట్లు వచ్చునో మా చెదనని బెదరించిపోయినాడు.

—కొరవ 10-వ పేజీలో



నెల్లూరు పాలిటెక్నిక్ విద్యార్థి సంఘ వార్షికోత్సవంలో ఉపన్యసిస్తున్న కలెక్టరు శ్రీ మజ్హరుల్‌హక్. కూర్చొనివున్నవారు ప్రిన్సిపాల్ శ్రీ సి. బి. గుప్త.

# ప్రోత్సాహకరంగావున్న నెల్లూరు పాలిటెక్నిక్ పరీక్షా ఫలితాలు
## —వార్షికోత్సవ సభలో ప్రసంగాలు

ఈ నెల 10 తేదీన, పెన్నానది ఉత్తర పొలిమేరక్రింద నిర్మితమైన నెల్లూరు పారిశ్రామిక శిక్షణసంస్థ భవనాలలో, నెల్లూరు గవర్నమెంటు పాలిటెక్నిక్ ఇంజనీరింగ్ విద్యార్థి సంఘ ద్వితీయ వార్షికోత్సవం, జయప్రదంగా జరిగింది. ఈ ఆనందోత్సవంలో, పురప్రముఖులు, అధికారులు, అనధికారులు అనేకమంది పాల్గొన్నారు.

పాలిటెక్నిక్ ఇంజనీరింగ్ విద్యార్థి సంఘ వార్షికోత్సవాన్ని జిల్లా కలెక్టరు శ్రీ మజరుల్ హక్ గారు ప్రారంభిస్తూ, తృతీయ పంచవర్ష ప్రణాళికలో, దేశం అభ్యుదయపథాన ఉరకలు వేస్తూ పురోగమిస్తున్నదనీ, తాను జిల్లా పర్యటన సందర్భంలో దేశాభ్యుదయ,సామాజికవికాస కృషిలో ప్రజల వుత్సాహాన్ని స్వయంగా చూస్తున్నాననీ చెప్పారు. ప్రభుత్వం తలపెట్టిన పలువిధ అభ్యుదయ పథకాలకు సాంకేతిక సిబ్బంది కొరత ఎంతగానో వుందనీ, ఈ అవసరం తీర్చడానికి పాలిటెక్నిక్‌లు ప్రధాన పాత్రవహించాల్సి వుందనీ శ్రీ హక్ అన్నారు.

నాటి వార్షికోత్సవసభకు అధ్యక్షత వహించిన పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ శ్రీ సి. బి. గుప్త కలెక్టరు శ్రీ హక్ గారికి, సదస్యులకూ స్వాగతం చెప్తూ ఇంజనీరింగ్ విద్యార్థి సంఘ ఆశయాలను వివరించారు. ఈసందర్భములో నెల్లూరు పాలిటెక్నిక్‌ను గురించి

—కొరవ 8 -వ పేజీలో

### శ్రీహరికోట రోడ్డు
## త్వరలో డాక్టరు సుబ్బరాయన్‌చే పని ప్రారంభం

శ్రీహరికోటదీవులకు రోడ్డువేయుటకు కేంద్రప్రభుత్వం రూ 11,50,000 లు మంజూరుచేసి, ఉత్తరువులు పంపినట్లు శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు తెలియజేసినారు. ఈ సంవత్సరం ఖర్చుపెట్టుటకు రూ 1,50,000 లు జిల్లాబోర్డుకు ట్రాన్సుఫరు చేసినట్లుగూడా తెలుస్తున్నది. శ్రీహరికోట ప్రజల చిరకాల వాంఛితం నేటికి సఫలమైనది.

ఆరులక్షల స్కీమును 11 లక్షల 50 వేలకు మార్పించి ఎక్కువ సహాయపడిన శ్రీ గోపాలరెడ్డిగారికి; ఈ విషయంలో కృషిచేసిన శాసనసభ్యుడు శ్రీ పెళ్లేటి గోపాలకృష్ణారెడ్డి ప్రభృతులందరికి నా ధన్యవాదములు.

ఈ రోడ్డు పనికి త్వరలో కేంద్ర రవాణాశాఖామాత్యులు డాక్టర్ సుబ్బరాయన్ ప్రారంభోత్సవం జరిపెదరు; శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు అధ్యక్షత వహింతురు.

—నల్లపరెడ్డి చంద్రశేఖర రెడ్డి.


పంటలకు పట్టే చీడలు—తెగుళ్లను
అమోఘముగా - మితవ్యయంతో సులభముగా నివారించుటకు

MICO

మైకోవారి చీడల-తెగుళ్ల మందులను వాడండి
డి. డి టి., బి. హెచ్. సి., లిండేన్, ఎండ్రిన్, క్లోర్‌డేన్, హెప్టాక్లర్, మలాతియన్, తియోడాన్, రాగి, మిశ్రమలు, గంధకములకు సంబంధించిన ఔషధప్రయోగాలకు యీ క్రిందివారితో సంప్రతించండి.

ది మైసూర్ ఇన్‌సెక్టిసైడ్స్ కంపెనీ,
31-ఏ, నార్తుబీచ్ రోడ్ — మద్రాసు-1.

# ఎలక్షన్ సన్నాహాలు

(3-వ పేజీ కొరవ)

బీహారు:

ఈ రాష్ట్రంలో 318 అసెంబ్లీస్థానాలలో 24 మినహా మిగతాసీట్లకు; 53 లోక్ సభ స్థానాలలో రెండుమినహా మిగతాస్థానాలన్నింటికీ కాంగ్రెస్ అభ్యర్థుల తుదిజాబితా రూపొందించబడింది. శ్రీమతి ఇందిరాగాంధి, శ్రీయుతులు యస్. కె. పాటిల్, నిజలింగప్ప గార్ల ఉపసంఘం, మంత్రివర్గ గ్రూపుకు, అసంతృప్తవర్గానికీమధ్య సామరస్యం సాధించగలిగారు. ఇరువర్గాలకు సమపాళ్ళలో అభ్యర్థిత్వాలివ్వబడ్డాయనీ; వినోదానంద ఝా కాయకర్తల్ని బలపరచేవిధంగానే సెలెక్షన్లు జరిగాయనీ అంటున్నారు. రాష్ట్రమంత్రి వర్గంలో రెవెన్యూమంత్రి శ్రీ జానకీ మహ్ మిశ్రా తప్ప మంత్రులందరికీ; ఈ రాష్ట్రంనుండి కేంద్ర మంత్రులు, ఉపమంత్రులుగావున్న శ్రీయుతులు సత్యనారాయణ్ సిన్హా, జగ్జీవన్ రామ్, యస్. యన్. మిశ్రా, బి. ఆర్. భగత్, శ్రీమతి తారకేశ్వరీసిన్హా గార్లకు టిక్కెట్లివ్వబడ్డాయి.

ఉత్తరప్రదేశ్:

ఉత్తరప్రదేశ్ జాబితాను కేంద్ర ఎన్నికలసంఘం పరిశీలించేటప్పుడు దాదాపు మూడువేలమంది కాంగ్రెసువాదులు, ఏ. ఐ. సి. సి. కార్యాలయంముందు చేరారట! ఒక్క రెవెన్యూమంత్రి శ్రీ చరణ్ సింగ్ మినహా, మొత్తం యు. పి. మంత్రివర్గం ఢిల్లీలోనే వారంపైగా వుండిపోయింది. 430 అసెంబ్లీస్థానాలలో 270 సీట్లకుమాత్రం రాష్ట్రస్థాయిలో అంగీకారంకుదిరింది. 160 స్థానాల విషయంలో నిర్ణయాధికారం కాంగ్రెసు కేంద్రఎన్నికలసంఘానికి వదలివేయబడింది.

లోక్ సభకు సంబంధించి 86 స్థానాలకుగా 56 సీట్లకే అభ్యర్థులనిర్ణయం జరిగింది. ఉత్తరప్రదేశ్ శాసనసభకు సంబంధించిన కాంగ్రెస్ అభ్యర్థులజాబితా, కేంద్రఎన్నికలసంఘం పరిశీలనలోవుంది. ఈవారంలోనే సెలెక్షను పూర్తికావచ్చు.

మధ్యప్రదేశ్:

ఒక పార్లమెంటుస్థానం, 24 శాసనసభ స్థానాలకు మినహా మిగతా మధ్యప్రదేశ్ కాంగ్రెసు అభ్యర్థులను, కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయించింది. ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ యం. సి. దాస్లెహారా, ముఖ్యమంత్రి డాక్టర్ కట్జూలతో సంప్రతించిన తర్వాతనే మధ్యప్రదేశ్ అభ్యర్థుల జాబితా పూర్తిచేయబడింది. ఈ రాష్ట్రానికి సంబంధించి 21 మంది మంత్రులు సెలెక్టు చేయబడ్డారు. పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ శంకర్ లాల్ తివారీ లోక్ సభకు అభ్యర్థిగా నిర్ణయించబడడం ఆశ్చర్యం కలిగించింది. వీరు కేంద్రానికి బదిలీ కావడంతో కట్జూకుపోటీ తప్పిపోయింది. కేంద్రమంత్రి వర్గంలో సరైన ప్రాతినిధ్యంలేని మధ్యప్రదేశ్ కు సముచిత స్థానమొసంగుటకే శ్రీ తివారీని ఆ రీతిగా నిర్ణయించారని, ఢిల్లీరాజకీయవర్గాలలో భావించబడుతున్నది. మిగతా 24 శాసనసభల స్థానాలకు అభ్యర్థుల నిర్ణయం, శ్రీమతి ఇందిరాగాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి గార్లకు వదలబడింది.

మద్రాసు:-

ఈ రాష్ట్రానికి సంబంధించి యింకా 50 శాసనసభల స్థానాలకు, 17 పార్లమెంటరీ స్థానాలకు అభ్యర్థుల నిర్ణయం జరుగవలసివుంది. తమిళ్ నాడు కాంగ్రెసు కమిటీ, పై స్థానాలకు సంబంధించి అభ్యర్థుల జాబితాను యీ వారం కేంద్ర ఎన్నికల సంఘానికి పంపింది. ప్రధాని నెహ్రూ సమ్మతి ముందుగావుంచి శ్రీ టి. టి. కృష్ణమాచారిగారిని మదరాసు పార్లమెంటుకు పంపాలని మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ ప్రయత్నిస్తున్నారట. మిగతా మద్రాసు అభ్యర్థుల జాబితా, బహుశా పాట్నా కాంగ్రెసు మహాసభానంతరం, కేంద్ర ఎన్నికలసంఘ పరిశీలనకు రావచ్చునని భావించబడుతున్నది. మద్రాసు రాష్ట్రంనుంచి పార్లమెంటుకు కాకలుతీరిన మేధావులు, ప్రజ్ఞాశాలురు శ్రీయుతులు డాక్టర్ సుబ్బరాయన్, యస్. వి. రామస్వామి, సి. సుబ్రమణ్యం, ఓ. వి. అళగేశన్ ప్రభృతులు వెడుతున్నారు. వీరిలో ఎవరెవరిని కేంద్ర మంత్రులనుగా వరించాలో మన ప్రధానికి చిక్కైన సమస్యే!

## ఆంధ్రలో కాంగ్రెసు అగ్ర నాయకుల పర్యటన

ప్రధాని శ్రీ నెహ్రూ ఫిబ్రవరిమొదటివారంలో ఒకరోజు హైదరాబాద్, విజయవాడ, వరంగల్ పట్టణాలలో పర్యటిస్తారట. జనవరి 1,2 తేదీలలో హైదరాబాద్, సికింద్రాబాద్ నగరాలలోను కొన్ని జిల్లాకేంద్రాలలోను, కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీదేశాయ్; ఫిబ్రవరి మొదటి వారంలో రెండురోజులు కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ సంజీవరెడ్డి; ఆ తర్వాత రైల్వే మంత్రి జగ్జీవన్ రామ్ రెండురోజులు; శ్రీ ధేబర్ ఎనిమిదిరోజులు; శ్రీ యస్. కె. పాటిల్ రెండురోజులు; లాల్ బహదూర్ శాస్త్రి ఒకరోజు; శ్రీమతి యిందిరాగాంధి ఒకరోజు ఆంధ్రప్రదేశ్ ఎన్నికల ప్రచార సందర్భంలో పర్యటిస్తారని తెలుస్తున్నది.

# మనదేశం

(2-వ పేజీ కొరవ)

పశ్చిమరాజ్యాల వాదాన్ని విరామంలో భారతప్రతినిధి శ్రీ ఝా పూర్వపక్షంచేశారు. కాని ఆయనకంటె సింహళ ప్రతినిధి శ్రీ మలాలశేఖర, భారతదేశచర్యను గట్టిగా సమర్థించారు. నెహ్రూను గురించి అమెరికా ప్రతినిధి అడ్లాయ్ స్టీవెన్సన్ చేసిన ఎగతాళి ప్రసంగాన్ని శ్రీ మలాలశేఖరే చక్కగా ఎదుర్కొన్నారు. శ్రీ మలాలశేఖర చేసిన అనర్గళ మహోత్తర ప్రసంగం, యిటీవల కొన్ని సంవత్సరాలుగా ఐక్యరాజ్యసమితిలో వినరాలేదనే చెప్పవచ్చు.

కాని అడ్లాయ్ స్టీవెన్సన్, భారతదేశం బలప్రయోగంపైచేసిన ఉద్రేకపూరిత ప్రసంగముమాత్రం అసందర్భంగావుంది. పోర్చుగల్ పక్షంగా బ్రిటన్, ఫ్రాన్సులు ఆడిన సామ్రాజ్యవాదుల నీచనాటకంలో, అమెరికా యీ అంతర్నాటకం యెందుకు ఆడవలసివచ్చిందో దురూహ్యంగావుంది. బలప్రయోగంలో అమెరికాకు విశ్వాసంలేదట! ఎంతచక్కని నీతిబోధ? కాని పూర్వం ఇరాన్ లో, లెబనాన్ లో, గతేడాది క్యూబా మీద దుష్టబుద్ధితో అకారణంగా అమెరికాజరిపిన సైనికచర్యల మాటేమిటి? అందులో బలప్రయోగంలేదా? ఇదంతా ధర్మసంరక్షణార్థం కాబోలు! ప్రస్తుతం డొమినికన్ రిపబ్లిక్ ను బెదిరించడం బలప్రయోగం కాదు కాబోలు! మాటకు పైన, ఈజిప్టుమీద బ్రిటన్, ఫ్రాన్సులు చేసిన దుర్మార్గపు దాడుల సమయంలో యీ నీతిబోధ లెక్కకు రాలేదు? ఇండియాకు ద్వంద్వనీతి కలదని శ్రీ అడ్లాయ్ స్టీవెన్సన్ ఆరోపించారు. దీనికి మనప్రతినిధి శ్రీ సి. యస్. ఝా సరైన సమాధానం యిచ్చారు. ఆ ద్వంద్వనీతి భారత్ ది కాదనీ, అమెరికాకే కలదన్నారు. వలసతత్వం సమస్యపై తమవైఖరేమిటో నిర్మొగమాటంగా తేల్చిచెప్పమని శ్రీ ఝా అడిగేటప్పటికి అమెరికాప్రతినిధి తెల్లముఖం వేశారు. స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం నీతులు ధర్మబోధచేసే పశ్చిమరాజ్యాల నీచబుద్ధి, గోవా విముక్తివిషయంలో బాగా వెల్లడైనది. పులికి మచ్చలెట్లా మారవో, వలస రాజ్యాధికారుల బుద్ధులు మారవని మరోసారి లోకానికి వెల్లడైనది.

## టెండరు నోటీసు

★ ★ ★ ★

నెల్లూరుజిల్లా, కోవూరు తా॥, పశ్యేరు పంచాయతి 25-12-61 తేది సా॥ 4 గం॥కు పార్కు ప్రహరీగోడ టెండర్లు పంచాయతీ ఆఫీసులో తీసుకోబడును.

ఎస్టిమెంటు మొత్తము రూ. 3250/- లు డిపాజిటు రూ. 150/- లు. పూర్తి వివరములు ఆఫీసులో తెలుపబడును.

— కె. వీరారెడ్డి,
పంచాయితీ ప్రెసిడెంటు, పశ్యేరు.






Edited, Printed and Published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, 170 Thipparajuvari Street, Nelore